క్లుప్తంగా

ఆంజనేయస్వామికి పూజలు



అలంకారంలో గాండ్లవీధి అంజన్న

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని గాండ్ల వీధి, ఇరిగేషన్ కార్యాలయం, టోల్‌గేట్‌ల వద్ద నున్న ఆంజనేయస్వామి ఆలయాలలో మంగళ వారం భక్తులు ప్రత్యేక పూజలు జరిపించారు. మూలవిరాట్‌కు పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే భక్తులం దరూ సహస్రనామాలతో స్వామికి ఆకుపూజ చేశారు.

అంతర్ పంటలతో ఆదాయం



బొప్పాయి పంటలో అంతర్ పంటగా చామంతిని సాగు చేసిన రైతు

పుల్లంపేట : ప్రతి రైతు అంతర్ పంటలు సాగు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించుకొని ఆదాయం పొందవచ్చని వ్యవసాయ అధికా రిణి గాయత్రి అన్నారు. మంగళవారం మం డల పరిధిలోని పెరియవరం రెవెన్యూ గ్రామం లో బొప్పాయి తోటలో అంతర్ పంటగా చామంతి సాగు చేయడం జరిగిందన్నారు. తద్వారా చీడపీడలు నివారించవచ్చని, తద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. కావున ప్రతి రైతు అంతర్ పంటలు సాగు చేసుకొని నష్టాలు రాకండా లాభాల బాటలో పయనిం చాలని ఆమె సూచించారు.

బహుమతుల ప్రదానం



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

రాజంపేట టౌన్ : ఇటీవల ఎస్‌ఎఫ్‌ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో టెన్త్ విద్యార్థులకు నిర్వహించిన ప్రజ్ఞావికాస్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మం గళవారం స్థానిక మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కొండూరు ప్రమీల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షలకు సమయం ఆసన్నమైందని అందు వల్ల ప్రతి విద్యార్థి సమయాన్ని వృథా చేసు కోకుండా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ప్రజ్ఞావికాస్ పరీక్షలో మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గీతిక, సబిహాలు ప్రథమ, ద్వితీయ బహుమ తులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ఓబులేసు, మోహన్, శ్రీహరి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మదన్‌మోహన్ రెడ్డి, మనోజ్, అబ్రహం పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ



సామగ్రి అందుకున్న విద్యార్థులతో దాతలు

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగ లూరు కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న 23 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేసినట్లు ఎంఈఓ గిరి వరదయ్య తెలి పారు. శ్రీదేవి డ్రామా కంపెనీలో సెలబ్రిటీ అయిన హనీ ముందస్తు పుట్టినరోజు సంద ర్భంగా పెనగలూరు అరుంధతివాడ యూత్ సభ్యులు కేక్‌కట్ చేసి విద్యార్థులకు విద్యాసా మగ్రి పంపిణీ చేశారు. పలకలు, బ్యాగులు, పెన్సిళ్లు, కంబాక్సులు, చాక్లెట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు వెంకటరమణ, సుబ్బరత్నమ్మ, అరుంధతివాడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిశ్చయ పోషణ మిత్ర పంపిణీ



పోషకాహారం పంపిణీ చేస్తున్న డాక్టర్ బ్రహ్మకుమారి

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని కమ్యూ నిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ శైలజ ఆదేశాల మేరకు వైద్యాధికారిణి బ్రహ్మకుమారి ఆధ్వ ర్యంలో క్షయ రోగులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటే ఆరు నెలల్లో తగ్గుతుందన్నారు. పోషక ఆహారం తీసుకోవడం వలన నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం మురళీ, ఆశియా తదితరులు పాల్గొన్నారు.

అమ్మలగన్న అమ్మ.. మల్లూరమ్మ

- రేపటి నుంచి జాతర మహోత్సవం
- అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు



మల్లూరమ్మ మూలవిరాట్



అమ్మవారు కొలువైవున్న ఆలయం

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామం కొత్తపల్లెలో వెలసియున్న శ్రీ మల్లూరమ్మ తల్లి అమ్మలగన్న అమ్మగా విరాజిల్లుతోంది. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం ఫాల్గుణ మాసం శుక్ల పక్షము పౌర్ణమి పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీ గురువారం నుంచి జాతర (తిరునాల) మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 13న నిండు తిరునాల, 14న మైల తిరునాలను నిర్వహించనున్నారు. ఈ నెల 12వ తేదీన రాత్రి అమ్మవారికి తిమ్మారెడ్డిగారిపల్లె నుంచి మంగళవాయిద్యాలతో ఆలయం వద్దకు పల్లకిలో తీసుకురానున్నారు. 14న ఉదయం సిద్దల పూజ, బోనాలు, సంతానం లేని వారు అమ్మవారికి వరపడుట అనంతరం అమ్మవారికి పూజలు ప్రారం భమవుతాయి. ఉదయం 8 గంటలకు అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ, ప్రసాదం వితరణతోపాటు జాతరకు వచ్చే వారికి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. అదే విధంగా మొక్కుబడులు కలిగిన భక్తులు చాందినీ బండ్లను ఆలయం చుట్టూ తిప్పి వారి మొక్కుబడులను అదే రోజు రాత్రి తీర్చుకుం టారు. 14న సాయంత్రం అమ్మవారికి యథాస్థానం చేర్చడంతో తిరునాల ముగియనుంది. పూలతో అమ్మవారి గుడి అలంకరణ, విద్యుత్ దీపాలతో అమ్మవారి గుడి అలంకరణను ఏర్పాటు చేశారు. ఈ జాతరకు మల్లూరు కస్బా నుంచి శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారు జ్యోతులతో మల్లూరమ్మ దగ్గరకు ఊరే గింపుగా రానున్నారు. అదే విధంగా తిరునాల మహోత్సవంలో జబర్దస్త్ ఆర్టిస్టులతో ప్రత్యేక కార్య క్రమాన్ని ప్రదర్శించనున్నారు. అదే విధంగా డ్యాన్సు, పాటలు, మిమిక్రీ గ్రూపులతో వినోద కార్య క్రమాలు, బాణసంచా ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన ఈ తిరునాలకు జిల్లావా సులే కాకుండా చెన్నై, బెంగళూరు, అనంతపురం, చిత్తూరు తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. తిరునాలను దృష్టిలో ఉం చుకొని పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఆలయంలో భక్తుల రాకను దృ ష్టిలో ఉంచుకుని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు దేవదాయ శాఖ అధికారులు తెలియజేశారు. అదే విధంగా విద్యుత్ శాఖ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించేలా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను అమరుస్తున్నారు.

ఆలయ చరిత్ర

విజయనగరం సామ్రాజ్యంలో సామంతరాజుగా ఉన్న జగ్గరాజు ఈ ప్రాంతాన్ని పాలించేవాడు. వారి రాజ్యంలో కలరా, ప్లేగు, మలేరియా వంటి వ్యాధులు, కరువు కాటకాలు చుట్టుముటాయి. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో జగ్గరాజు భార్యకు దేవత కలలో కనిపించి ఈ ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించి పూజలు చేయాలని చెప్పగా 16వ శతాబ్దం లో మల్లూరమ్మ ఆలయం నిర్మించి పూజలు చేస్తు న్నట్టు చరిత్ర చెబుతోంది. అప్పటి నుంచి రోగాలు, కరువు కాటకాలు దూరమై ప్రజలందరూ సుభిక్షంగా జీవించినట్టు తెలుస్తోంది. అప్పటి నుంచి ప్రతి సంవ త్సరం ఫాల్గుణ మాసంలో వచ్చే శుద్ధ పౌర్ణమి రోజున అమ్మవారికి తిరునాల మహోత్సవాన్ని వైభ వంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఆలయంలో నిత్యం పూజలు, శుక్రవారం అభిషేకం, ఆదివారం బోనాలు, మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు.

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకను విజయవంతం చేయాలి

వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు అర్బన్ : పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి వారికి సంక్షేమ పథకాలు అం దించడమే కాక అభివృద్ధిలో భాగస్వామ్యం చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన కోడూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డారు. బుధవారం (నేడు) జరగబోయే వైఎస్సా ర్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కేడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. నియో జకవర్గ కేంద్రంలో జరిగే కార్యక్రమానికి నాయ కులు, కార్యకర్తలు తరలిరావాలని చెప్పారు. పార్టీ జెండా ఆవిష్కరణతోపాటు వైఎస్సార్ కాంస్య విగ్ర హానికి నివాళులు అర్పించి సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

యువత పోరుకు తరలివెళ్దాం

నేడు రాయచోటిలో కలెక్టరేట్ వద్ద యువత, విద్యా ర్థులు, నిరుద్యోగులకు అండగా జరిగే నిరసనకు ఉదయం 8 గంటలకు కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున బయలుదేర నున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు యలగచెర్ల శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, సీహెచ్ రమేష్, మండల నాగేం ద్ర, హరికృష్ణారెడ్డి, నందాబాల, బండారు మల్లి, దామర్ల సిద్దయ్య, డీవీ రమణ పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి తోడ్పడాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారి హరి

లక్కిరెడ్డిపల్లి : క్షయ వ్యాధిగ్రస్తుడు తుమ్మినా, దగ్గినా గాలి ద్వారా క్షయ వ్యాప్తి చెందుతుందని క్షయవ్యాధి అధికారి హరి పేర్కొన్నారు. మంగళవారం దప్పేప ల్లి గ్రామం జాండ్రపల్లి జెడ్పీ హైస్కూల్‌లో క్షయవ్యా ధిపై ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి అధికారి హరి మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు, దగ్గిన ప్పుడు గల్లలో రక్తం పడుట, ఆకలి తగ్గడం, రొమ్ములో నొప్పి రావడం వంటి లక్షణాలు ఉన్న వెం టనే అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తునికి పౌష్టి కాహారం కోసం ప్రభుత్వం నెలకు వెయ్యి రూపా యలు ఇవ్వడమే కాక మందులు ఉచితంగా ఇస్తామ న్నారు. క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి తోడ్ప డాలని వారు సూచించారు. కార్యక్రమంలో పాఠ శాల హెచ్‌ఎం రామకృష్ణ, రవీంద్ర, సీహెచ్ చంద్రశే ఖర్, ఉపాధ్యాయులు వెంకటకృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతర నిర్వహణకు అందరూ సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ సుధాకర్

చిన్నమండెం : మల్లూరమ్మ జాతర నిర్వహణపై అధి కారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. వారు మాట్లా డుతూ ఈ నెల 13, 14వ తేదీల్లో కొత్తపల్లి గ్రామం లో కొలువైన మల్లూరమ్మ జాతర నిర్వహించను న్నట్ట తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఆలయ ఈఓ కొండారెడ్డి, ఎం పీడీఓ శేఖర్‌నాయక్‌లు తెలిపారు. జాతరలో చాంది నీబండ్లు తిప్పేవారు అనుమతి పొందాలని అశ్లీల నృత్యాల ప్రదర్శన చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ సుధాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లూరు సర్పంచ్ నజీర్, కొత్తపల్లి సర్పంచ్ లక్ష్మీ రెడ్డి, వండాడి సర్పంచ్ ముసల్‌రెడ్డి, వండాడి మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ చక్రపాణి రెడ్డి, బాబురెడ్డి, ఏఓ కొండారెడ్డి, వీఆర్‌ఓలు, పం చాయతీ సెక్రటరీలు, ఏఎస్‌ఐ రఘురామయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్న పత్రాలు




ప్రశ్నపత్రాలను భద్రపరుస్తున్న అధికారులు

రాజంపేట టౌన్ : ఈనెల 17వ తేదీ నుంచి ప్రారం భంకానున్న టెన్త్ పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు రాజం పేట పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. ఈనెల 10వ తేదీ తొలిసెట్ ప్రశ్నపత్రాలు రాగా, రెండవ సెట్ ప్రశ్నాపత్రాలు మంగళవారం జిల్లా కేంద్రమైన రాయచోటి నుంచి రూట్ ఆఫీసర్లు కొండూరు రఘునాథరాజు, అనంతకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ప్రత్యేక వాహనంలో రాజంపే టకు తీసుకొచ్చారు. ఈ ప్రశ్నపత్రాలను ఆయా పరీక్షా కేంద్రాల ఎగ్జామినేషన్ చీఫ్ ఆఫీసర్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు ట్రంక్ పెట్టెలో పెట్టి పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. ఇదిలావుంటే రాజంపేట పట్టణంలో మొత్తం ఏడు పరీక్షా కేంద్రాల్లో, రూరల్ ఏరియాలోని బోయినపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్షలు జరగనున్నాయి. రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో రెండు, జెడ్పీ బాలికోన్నత పాఠశాల (గర్ల్స్ హైస్కూల్)లో రెండు పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేయగా, మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, ఇన్‌ఫాంట్ జీసెస్ హైస్కూల్, బోయినపల్లె జెడ్పీ ఉన్నత పాఠశా లల్లో ఒక్కో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

ఛలో విజయవాడను విజయవంతం చేయండి

సుండుపల్లె : ఈ నెల 17వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య తెలిపారు. మంగళ వారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్మి కులకు కరపత్రాలు అందించి ప్రచారం నిర్వహిం చారు. పంచాయతీ కార్మికులు, వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ప్రతి నెలా 5వ తేదీన జీతం చెల్లిం చాలని, తొలగించిన పంచాయతీ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవడంతోపాటు ఇతర సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సమా వేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మికులు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సహాయ కార్యదర్శి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు



ముత్యాల శ్రీనివాసులు ఎస్‌ఐ, సుండుపల్లె

సుండుపల్లె : మండల పరిధిలో ఉద్యో గాలు ఇప్పిస్తామంటూ దళారులు చెప్పే మాయమాటలను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని ఎస్‌ఐ ముత్యాల శ్రీనివా సులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఉద్యో గాల పేరుతో మోసపోయిన నిరుద్యోగ యువతీ యువకులు సంఖ్య ఎక్కువగా ఉంటోందన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ దళారులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, అక్రమ మార్గంలో ఉద్యోగాలు సంపాదించడం నేరం అన్నారు. సాఫ్ట్ వేర్ సంబంధిత ప్రైవేట్ ఉద్యోగాలకు వెళ్లే యువతకు మంచి కంపెనీలలో ఉద్యోగం ఇప్పి స్తామని, నెలకు అధిక మొత్తంలో జీతాలు వస్తాయని దళారులు చెప్పే మాటలను విశ్వసించవద్దని సూచిం చారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవ రైనా చెబితే ముందుగా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. అలాగే ప్రభుత్వ సంబంధిత వ్యవస్థ ద్వారా వచ్చే నోటిఫికేషన్ ఆధారంగా మాత్రమే నిరుద్యో గులు ఉద్యోగానికి అర్హులు అవుతారని ఎలాంటి అధికారిక ప్రకటన లేకుండా ఉద్యోగం ఇస్తామంటే నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. అక్రమ మార్గంలో ఉద్యోగాలకు అప్పు చేసి దళారులకు డబ్బులు కట్టి మోసపోయి ప్రాణాల మీదకు తెచ్చు కోవద్దని ఆయన హెచ్చరించారు.

వన్యప్రాణులకు తాగునీటి సౌకర్యం



సాసర్ పిట్‌లలో నీటిని నింపుతున్న అధికారులు

సిద్దవటం : వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని సిద్ద వటం రేంజిలోని అటవీ పరిసరాల్లో వన్యప్రాణులకు, అడవి జంతువులు తాగునీటి సౌకర్యాలను కల్పిం చామని రేంజర్ కళావతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో వన్యప్రాణులు, అటవీ జంతువులు తాగునీటి కోసం గ్రామాల్లోకి రాకుండా కడప డీఎఫ్‌ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు అటవీ ప్రాంతాల్లోని సాసర్ పీట్లతో పాటుగా, పలు నీటి కుంటల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపి వన్యప్రాణులకు తాగునీటి సౌకర్యం కల్పించామ న్నారు. గ్రామాల్లోకి వన్యప్రాణులు, జంతువులు వస్తే ప్రజలు వాటికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టవద్దని, అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అటవీ జం తువులకు హాని తలపెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఓబులేస్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మొల్లమాంబ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

కడప కల్చరల్ : తొలి తెలుగు రామాయణ రచ యిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వమే నిర్వ హించాలని మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్య క్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు కలె క్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని కోరారు. మం గళవారం కలెక్టర్ చాంబర్‌లో ఆయనను కలిసి హనుమంతరావు ఈ మేరకు వినతిపత్రాన్ని సమరి ్పంచారు. యేటా మార్చి 13న మొల్లమాంబ జయం తిని ప్రభుత్వమే పండుగలా నిర్వహించాలని, ఆమె ఘనతను చాటాలన్నారు.

‘యువత పోరు’ను జయప్రదం చేయండి

రాయచోటి అర్బన్ : ఈ నెల 12వ తేదీ బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహింప తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్‌ఆర్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలను వెంటనే విడుదల చేయాలని, మెడికల్ కళా శాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులకు అండగా నిలుస్తూ కార్యక్రమం చేపట్టా మన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరు ద్యోగులు, యువకులు బుధవారం ఉదయం 10గం టలకు కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న జాతీయ జెం డా వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తామన్నారు.

గ్లకోమా వ్యాధిపై అవగాహన సదస్సు



గ్లకోమాపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

చిట్వేలి : గ్లకోమా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నలభై సంవత్సరాలు దాటిన వారు కంటి పరీ క్షలు చేయించుకోవాలని, అలాగే నేత్ర వైద్యుడిని సం ప్రదించి సలహాలు, సూచనలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యులు అబ్దుల్ వకీల్ అన్సారీ పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక పీహెచ్‌సీలో గ్లకోమా వ్యాధిపై అవగా హన సదస్సు జరిగింది. కంటిలో పెరిగే అధిక పీడం, ఆప్టిల్ నాడి సన్నబడడం, కార్నియా పలచబడడం, గ్లకోమా కుటుంబ చరిత్ర కలిగి ఉండడం, చక్కెర వ్యాధి కలిగి గాయాల వలన అధిక స్టెరాయిడ్స్ వాడ టం వలన గ్లకోమా వ్యాధి వచ్చే అవకాశం ఉంద న్నారు. వైద్యులు సల్మా, పీఎంఓ ఓబులేసు, ఎంపీ హెచ్‌ఓ విజయ్ కుమార్, ఎల్డీసీ రవిశంకర్, పీహెచ్‌ఎన్ విజయకుమారి, ఎంఎల్‌హెచ్‌పీలు, సీసీహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి

రైల్వేకోడూరు అర్బన్ : క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆకాంక్ష లను చేరుకోవాలని శాంతి సేవా సొసైటీ వ్యవస్థాప కులు ఎం.ప్రసాద్ తెలిపారు. మంగళవారం మం డల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థి నులకు పరీక్షలకు సంబంధించిన సామగ్రిని సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభు దాస్, రోష్ణ సభాపతి, మణి పాల్గొన్నారు.

నివాళి

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దప్పేపల్లి గ్రామం రెడ్డివారిపల్లికి చెందిన ప్రభుత్వ చౌక దుకాణం డీలర్ వేమిరెడ్డి రెడ్డన్న (70) అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమా దేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు రెడ్డన్న మృతదేహా నికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. కార్యక్రమంలో రంగారెడ్డి, వెంకటరా మిరెడ్డి, రవిరెడ్డి, జయచంద్రారెడ్డి, రమేష్, వరప్ర సాద్ రెడ్డి, ధర్మారెడ్డి, తాటిగుట్ల రంగారెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు చర్యలు చేపట్టాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఓ సురేష్

పెనగలూరు : ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉండి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో మామిడి తోటలో చీడపీడలు ఎక్కువగా ఉన్నాయని హార్టిక ల్చర్ అధికారి సురేష్ అన్నారు. మంగళవారం కొం డూరు వెలగచర్ల గ్రామాలలో మామిడి తోటలపై ఆయన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నల్ల తామర పురుగులు తల్లి, పిల్ల పురుగులు గుంపులుగా చేరి పూత, పిందెల నుంచి రసాన్ని పీల్చుతున్నాయని, దీంతో పూత మాడిపోతుందని వారు తెలిపారు. పురుగులు ఆశించిన మామిడి తోటలో పూత పూర్తిగా రాలిపోయి రైతు ఆర్థికంగా నష్టపోతారన్నారు. పురుగుల ఉత్పత్తి అత్యధికంగా ఉన్న తోటల్లో మందులు వాడాలని ఆయన తెలి యజేశారు.


చెన్నయ్యగారిపల్లె నీటి సమస్య పరిష్కారానికి అడుగులు



తాగునీటి పైపులైన్ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

నందలూరు : దశాబ్దాలుగా మంచినీటి కోసం అవస్థలు పడుతున్న చెన్నయ్యగారిపల్లెకు ఎట్టకేలకు పరిష్కార దిశగా అడుగులు పడ్డాయి. ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి కృషితో మండలంలోని నల్లతి మ్మయ్యగారిపల్లి నడిగడ్డ అగ్రహారం నుంచి చెన్న య్యగారిపల్లి గ్రామం వరకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూఅర్బన్ మిషన్ కింద రూ. 50 లక్షల నిధులు మం జూరయ్యాయి. మంగళవారం పైప్‌లైన్ పనులు ప్రారంభం కాగా వాటిని ఎంపీపీ మేడా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాణ్యమైన పైపులతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారులు 38 అడుగుల లోతులో నీరు పడ తాయని తెలపడంతో మార్చి, ఏప్రిల్ నాటికి డ్రై అయిపోతాయని, 80 అడుగులు లోతులో బోర్ వేస్తే ఎప్పటికీ నీరు ఉంటుందని తెలిపారు. ఎక్కువ లోతులో వేయడం వలన కలకాలం నీరు అం దుబాటులో ఉంటుందని, అలా వేయడం వల్ల ప్రజ లకు ఎంతో ఉపయోగకరమని ఎంపీపీ ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.

కలల సాకారానికి నిరంతరం శ్రమించాలి



విద్యార్థులకు సందేశం ఇస్తున్న స్వామి అనుపమానంద



యువ జాగృతిలో పాల్గొన్న విద్యార్థులు

రాజంపేట రూరల్ : కలల సాకారానికి యువత నిరంతరం శ్రమించాలని రామకృష్ణ మిషన్ కార్య దర్శి స్వామి అనుపమానందజీ మహరాజ్ విద్యార్థు లకు సూచించారు. స్థానిక అన్నమాచార్య విశ్వవిద్యా లయంలో మంగళవారం ఏయూ, రామకృష్ణ మఠం సంయుక్తంగా ‘యువ జాగృతి’ వ్యక్తిత్వ వికాస కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనుపమానంద ద్వితీయ సంవ త్సరం బీటెక్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెంపొం దించేలా, నైతిక విలువలను అలవర్చుకునేలా, సమాజానికి ఉపయుక్తమైన జ్ఞానాన్ని పొందేందుకు ఎలాంటి సూత్రాలు పాటించాలో వివరించారు. విద్యార్థులు స్వామి వివేకానంద ఆశయాలను కొన సాగించాలన్నారు. విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా అది వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా ఉండాలన్నారు. నిజమైన విజయం మన ఆచరణలో ప్రతిఫలించాలనే తత్వాన్ని యువత అవలంబించాలన్నారు. కార్యక్రమంలో ఏయూ ఉపకులపతి డాక్టర్ ఇ.సాయిబాబారెడ్డి, ఈవెంట్ కో–ఆర్డినేటర్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం .వి.నారాయణ, ఆలమ్ని కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.ప్ర సాద్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీలను నియమించాలి

మదనపల్లె : ఎస్సీ,ఎస్టీ కేసుల సత్వర పరిష్కారం కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు రాష్ట్రంలోని పోలీస్ వ్యవస్థలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎస్సీ ,ఎస్టీసెల్ డీఎస్పీలను ఎన్నికలకు ముం దు తొలగించారని, వారిని తిరిగి నియమించాలని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బహుజన సేన ముఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బహు జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు మాట్లా డుతూ రాష్ట్రంలో 2014లో ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారం కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార సులను గౌరవిస్తూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని బలపరిచే విధంగా పోలీసు వ్యవస్థలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ సెల్ ను ఏర్పాటు చేసి ప్రత్యేక డీఎస్పీలను నియమించారన్నారు. ఈ వ్యవస్థ ఎస్సీ ,ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం చేస్తూ వారికి అం డగా ఉపయోగపడిందన్నారు. ఈ నేపథ్యంలో 2024లో ఎన్నికలకు ముందు.. 98 మంది ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీలను రద్దు చేసి, ఎస్సీ ,ఎస్టీ బాధిత వర్గా లకు తీరని అన్యాయం చేశారన్నారు. ఈ విషయమై.. మార్చి 24న రాష్ట్ర రాజధాని విజయవాడ ధర్నా చౌక్ లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు.